సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలి

ఆసిఫాబాద్ టౌన్ : పట్టణంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆసిఫాబాద్ టౌన్, మే 10 : రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు పట్టణంలోని జన్కాపూర్, బంగ్లవాడ, ఎస్సీ కాలనీలో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అహ్మద్, ఉద్యమ గాయకుడు ఇర్ఫాన్, నాయకులు నిసార్, చిలువేరు వెంకన్న, తారిక్, సాజిద్, అమర్ బిన్ అహ్మద్, ఇస్లాం, రవి, అహ్మద్, కార్తీక్, శైలెందర్, సుప్రజ, ఉమ, లలిత, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన : ప్రచారం చేస్తున్న నాయకులు

రెబ్బెనలో..

రెబ్బెన, మే 10 : మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాటు శ్రీధర్‌రెడ్డి , ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, కోఅప్షన్‌మెంబర్ జోరోద్దీన్, బీఆర్ఎస్ మహిళా మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాపర్తి అశోక్, మాజీ సర్పంచ్ బొమ్మినేని అహల్యాదేవి, మాజీ ఉపసర్పంచ్ బొమ్మినేని శ్రీధర్, నాయకులు దుర్గం రాజేశ్, అన్న పూర్ణ మురళీగౌడ్ ఉన్నారు.

జన్నారంలో..

జన్నారం, మే 10 : జన్నారం మండలంలో బీఆర్ఎస్ బూత్ కమిటీ, గ్రామ కమిటీల అధ్యక్షులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పొనకల్ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, కో-ఆప్షన్ సభ్యుడు మున్వర్, భరత్‌కుమార్, బాలసాని శ్రీనివాస్‌గౌడ్ ఇంటింటా తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. జన్నారంలో తాళ్లపెల్లి రాజేశ్వర్, సురేశ్ ఉపాధి కూలీలను కలసి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు.

జన్నారం : ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

తహసీల్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా

కాగజ్‌నగర్, మే 10 : కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్న భూముల్లో వ్యవసాయాన్ని అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారని శుక్రవారం ఆయా గ్రామస్తులు తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తమ వద్ద ఉన్న పట్టాపాస్ పుస్తకాలు నకిలీవని దబాయిస్తూ తమను ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. స్పందించిన తహసీల్దార్ కిరణ్ కుమార్.. ఎన్నికల తర్వాత జాయింట్ సర్వే నిర్వహించి, సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో రైతులు ధర్నాను విరమించారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

RECRUITMENT

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253

NT-3277

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

మద్ది రాంచందర్ వర్ధంతి

మందమర్రి, మే 10 : ఆదివాసి నాయక్‌పోడ్ సేవా సంఘం వ్యవస్థాపకుడు మద్ది రాంచందర్ వర్ధంతిని శుక్రవారం సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది భాగ్గవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మందమర్రి బస్టాండ్ ఏరియాలోని రాంచందర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లొడం రాజ్ కుమార్, మేసినేని రాజన్న, కొమ్ముల బాపు, గంజి రాజన్న, రాజేశ్వరి, బైర్నేని లక్ష్మణ్, గుండం రాజేశ్, బద్ది శ్రీను, రెడ్డి లక్ష్మణ్, భూమేశ్, బద్ది చిన్నయ్య, తులసీరామ్, కూన అర్జున్, భీమ్సేన్, అశోక్, పల్ల దేవకి, ప్రదీప, పృథ్వి, ఉద్యోగ సంఘం నాయకులు రొడ్డ గోపాల్, శ్రీలేఖ, రమేశ్, శ్రీధర్ పాల్గొన్నారు.

కాసిపేటలో..

కాసిపేట, మే 10 : కాసిపేట మండలం దేవాపూర్ నాయకపుగూడలో మద్ది రాంచందర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయక్‌పోడ్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, మండలాధ్యక్షుడు బద్ది శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు భీమిని మహేందర్, సాంస్కృతిక కార్యదర్శి రెడ్డి లక్ష్మణ్, భూర రాజేశ్, మేకల మల్లేశ్ పాల్గొన్నారు.

బీజేపీని ఓడించాలి

శ్రీరాంపూర్, మే 10 : రాజ్యాంగం మారుస్తామని వస్తున్న బీజేపీని కార్మిక వర్గం ఓడించాలని పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కోరారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఎస్ఆర్పీ-1 గనిపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అధ్యక్షుడు సీతారామయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీసైదా, సహాయ కార్యదర్శి కొమురయ్య, పిట్ కార్యదర్శి దాడి రాజయ్య, మురళీచౌదరి, మోతె లచ్చన్న మారుపెల్లి బాబు, తౌటం మల్లేశం, నాయకులు అఫ్రోజ్‌ఖాన్, రాజుకుమార్, బానేశ్, అనంతరెడ్డి పాల్గొన్నారు.

చోరీ కేసులో ఒకరి అరెస్ట్

కాసిపేట, మే 10 : లంబాడీ తండా(డీ) గ్రామంలో ఏప్రిల్ 28న రాత్రి మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు దొంగలించిన ధర్మారావుపేటకు చెందిన బట్టు చరణ్‌ను అరెస్ట్ చేసినట్లు బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ తెలిపారు. ఇందులో బొమ్మెన అశోక్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఇంటి భయట సత్తవ్వ కండ్లలో చరణ్, అశోక్ కారం కొట్టి, పుస్తెల తాడు దొంగిలించారు. కొండాపూర్ యాప వద్ద చరణ్‌ను పట్టుకొని విచారించగా, దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. బంగారం, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు, పరారీలో ఉన్న అశోక్‌ను త్వరలో పట్టుకుంటామని ఏసీపీ తెలిపారు.

దండేపల్లి : ప్రచారం చేస్తున్న విజిత్‌రావు

శ్రీరాంపూర్ : ఎస్సార్పీ-3 గనిపై టీబీజీకేఎస్ నాయకులు

నస్పూర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న యూత్ నాయకులు

తాండూర్ : ద్వారాకాపూర్‌లో..

మళ్లీ మోసపోవద్దు

- గ్యారెంటీలను నమ్మి ఆగమైనం
- పెద్దపల్లి ఎంపీగా ఈశ్వర్‌ను గెలిపించుకోవాలి
- జిల్లాలో విస్తృతంగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

దండేపల్లి, మే 10 : 'అసెంబ్లీ ఎన్నికల సమయంలో అబద్ధపు గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్‌కు ఓటేసిన్రు.., ఎంపీ ఎలక్షన్ల కోసం కొత్త హామీలతో వస్తున్నరు.., మళ్లీ నమ్మి మోసపో తే గోసపడ్తం. తెలంగాణకు బీఆర్ఎస్సే శ్రీరామ రక్ష. కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం జరిగింది..' అంటూ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటా తిరిగుతూ ఓట్లు అభ్యర్థించారు. పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించాలంటే పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతున్నారు. దండేపల్లి మండలం చెల్లగూడెం, చింతపెల్లి, తానిమడుగు, నర్సాపూర్ గ్రామాల్లో కొ ప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్, పార్టీ యువనాయకుడు విజిత్‌రావు నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి, ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి, కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అనిల్, బీఆర్ఎస్ నాయకులు జాడి తిరుపతి, లక్ష్మణ్, వెంకటరమణ, అజయ్, రాకేశ్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



మందమర్రి : కరపత్రం చూపుతూ ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నస్పూర్‌లో..

నస్పూర్, మే 10 : నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ యువజన నాయకులు వార్డు పరిధిలోని కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తుచేశారు. కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటేసి, గెలిపిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు నోముల నరేందర్‌రెడ్డి, కందుల ప్రశాంత్, దగ్గుల మధుకుమార్, కాటం రాజు, జాడి భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్‌లో..

శ్రీరాంపూర్, మే 10 : సింగరేణి కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు, కార్మికులకు లాభాల వాటా ఇచ్చిన కేసీఆర్ కారు గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతు శ్రీరాంపూర్ ఎస్సార్పీ-3గనిపై టీబీజీకేఎస్ నాయకులు ప్రచారం చేశారు. సింగరేణి కార్మికులకు కేసీఆర్ ఆర్థికపరమైన హక్కులు కల్పించారని టీబీజీకేఎస్ కోమటిచేను గ్రామంలో ఉపాధి హామీ కార్మికులకు బీఆర్ఎస్ నాయకులు అవగాహన కల్పించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఉప సర్పంచ్ దుర్గం సూర్యప్రకాశ్, గ్రామ అధ్యక్షుడు సంకూరి సురేశ్, కుమ్మరి సంతోష్, దుర్గం సాగర్, శంకర్, జాడి చంద్రశేఖర్, జాడి గోపాల్, జాడి సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు. ధర్మారావుపేటలో మహిళా నాయకురాలు ఏనుగు మంజులారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ.., కాంగ్రెస్ హామీల అమలుపై చేస్తున్న మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

చెన్నూర్‌లో..

చెన్నూర్, మే 10 : చెన్నూర్ పట్టణంలోని 6వ వార్డు పద్మనగర్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు గడగడపకు ప్రచారం నిర్వహించారు. మోస పూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగెరస్‌కు బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ నవాజుద్దీన్, కౌన్సిలర్ రేవెల్లి మహేశ్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ (టీఎస్) ఆధ్వర్యంలో..

ఎమ్మార్పీఎస్ (టీఎస్) జిల్లా అధ్యక్షుడు తగరం మధురాజ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తరపున పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక్కడ ఎమ్మార్పీఎస్ (టీఎస్) నాయకులు శ్రావణ్, శ్యాం, ప్రశాంత్, దేవయ్య, పోచం, సాయికుమార్, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్ రూరల్, మే 10 : మండలంలోని ఆస్నాద్, నాగాపూర్, కొమ్మెర,ముత్తరావుపల్లి, సోమన్‌పల్లి, పొక్కూర్, అక్కెపల్లి, చింతలపల్లి, కిష్టంపేట గ్రామాల్లో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మోతె తిరుపతి, మాజీ సర్పంచ్ బుర్ర రాకేశ్ గౌడ్, అయిత పార్వతి, పెద్దింటి రాజన్న, నాగభూషణం, నాయకులు రత్న సమ్మిరెడ్డి, అయిత సురేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాసిపేటలో..

కాసిపేట, మే 10 : కాసిపేట మండలం బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి నాయకులతో కలిసి ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాసాడి రామకృష్ణ, ఎల్లాకుల రవి, చంద్రగిరి గోపాల్, మాసాడి ప్రదీప్, మాజీ ఉప సర్పంచ్ పుర్ర శేఖర్, మాసాడి రమేశ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మందమర్రిలో..

మందమర్రి, మే 10 : మందమర్రి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్నది. అన్ని వార్డుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్ ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. మార్కెట్, పాలచెట్టు ఏరియా, ఒకటి, రెండు, మూడోజోన్లలోని కార్మిక కాలనీలు, శ్రీపతినగర్, దీపక్‌నగర్, గాంధీ నగర్, రామన్‌కాలనీ, శాంతినగర్, విద్యానగర్, అంగడిబజార్, యాపల్ ఏరియాల్లో విస్తృత ప్రచారం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గుర్తుచేస్తున్నారు. ప్రచార కరపత్రాలను అందజేస్తూ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, ఎండీ అబ్బాస్, కొంగల తిరుపతి రెడ్డి, ఈశ్వర్, సీపెల్లి రాజలింగు, భూపెల్లి కనకయ్య, అనిల్ కుమార్, రామకృష్ణ, సీపెల్లి సాగర్, బెల్లం అశోక్, మహిళా నాయకులు ఎర్ర రజిత, తోకల నిరోషా, లలిత, రమ, సుజాత, సులోచన తదితరులు పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో..

సింగరేణి బొగ్గుగని కార్మికుల కష్టాలు తెలిసిన, గని కార్మికుడిగా పని చేసిన పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కే మద్దతు ఇవ్వాలని సింగరేణి మందమర్రి ఏరియాలోని వర్క్‌షాప్ కార్మికులను టీబీజీకేఎస్ నాయకులు కోరారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బొగ్గుగని కార్మికులకు కల్పించిన సౌకర్యాలు, హక్కులను వారికి వివరించారు. ఇటీవల టీబీజీకేఎస్‌ను వీడిన తోట రాజిరెడ్డి, మంచాల వెంకటి, నగేశ్, కుమారస్వామి, ప్రసాద్‌శర్మ తిరిగి టీబీజీకేఎస్‌లో చేరారు. వారిని యూనియన్ నాయకులు కండువాలు కప్పి స్వాగతం పలికారు. బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ రాజారమేశ్, బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి ఓ రాజశేఖర్, కేంద్ర నాయకుడు బడికెల సంపత్ కుమార్, ఈశ్వర్, భిల్లా మాధవరెడ్డి పాల్గొన్నారు.

మందమర్రి రూరల్, మే 10 : మండలంలోని వెంకటాపూర్‌లో జడ్పీటీసీ వేల్పుల రవి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటు వేసి, కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు.

క్యాతనపల్లి మున్సిపాలిటీలో..

రామకృష్ణాపూర్ : 4వ వార్డులో..

రామకృష్ణాపూర్, మే 10 : క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి రామకృష్ణాపూర్‌లోని 4వ వార్డు ఆర్కే-4 గడ్డ, శాంతినగర్, నాగార్జున కాలనీలో బీఆర్ఎస్ వార్డు కౌన్సిలర్ రేవెల్లి ఓదెలు, మాజీ వార్డు సభ్యురాలు జుంజుపల్లి సౌందర్య శశికుమార్ ఆధ్వర్యంలో నాయకులు, మహిళలు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, ఎండీ అబ్బాస్, కొంగల తిరుపతి రెడ్డి, ఈశ్వర్, సీపెల్లి రాజలింగు, భూపెల్లి కనకయ్య, అనిల్ కుమార్, రామకృష్ణ, సీపెల్లి సాగర్, బెల్లం అశోక్, మహిళా నాయకులు ఎర్ర రజిత, తోకల నిరోషా, లలిత, రమ, సుజాత, సులోచన తదితరులు పాల్గొన్నారు.

జైపూర్‌లో..

జైపూర్, మే 10 : మండలంలోని వివిధ గ్రామాల్లో శెట్‌పల్లిలో జడ్పీటీసీ మేడి సునిత ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇందారంలో వైస్ ఎంపీపీ పెద్దపల్లి రమేశ్ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఎంపీ ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెప్పాలని ఓటర్లను కోరారు. జైపూర్‌లో నిర్వహించిన ప్రచారంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట : కోమటిచేనులో..

చెన్నూర్‌లో గడపగడపకూ ప్రచారం చేస్తున్న నాయకులు

చెన్నూర్ రూరల్ : దుగ్నెపల్లిలో..

జైపూర్ : ఇందారంలో..

కేటీఆర్ సభను విజయవంతం చేయండి

చెన్నూర్ రూరల్, మే 10 : చెన్నూర్ పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించే కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ మంత్రి బాపు, జడ్పీటీసీ మోతె తిరుపతి తెలిపారు. పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారంలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. మండలంలోని కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తరలిరావాలని కోరారు.

జైనూర్ దవాఖానలో తనిఖీ



దవాఖానలో వైద్యులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దాసరి వేణు

జైనూర్, మే 10 : జైనూర్ సర్కారు దవాఖానలో శుక్రవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దాసరి వేణు తనిఖీ చేశారు. దవాఖానలో వైద్య సేవలు ఇతర విషయాలపై వైద్యాధికారి అశోక్ ను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని వ్యాధుల పరిస్థితులు ఆస్పత్రిలో వైద్య ఉద్యోగుల ఖాళీలపై ఆరా తీశారు. వైద్యాధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వైద్యాధికారి అశోక్ వివరించగా అడిషనల్ కలెక్టర్ స్పందించి వైద్యాధికారులను నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ తిరుపతి, వైద్యాధికారి అశోక్, సాంబ లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

సక్రమంగా విధులు నిర్వర్తించాలి

హాజీపూర్, మే 10 : పోలీసులు ఎన్నికల విధులను అంకితభావంతో నిర్వర్తించాలని మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్ సూచించారు. గుడిపేట 13వ పోలీస్ బెటాలియన్ నుంచి విధులకు వెళ్తున్న పోలీసులతో, పోలీసు శిక్షణలో ఉన్న సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కమాండెంట్ సయ్యద్ జమీర్ పాషా, అసిస్టెంట్ కమాండెంట్ నాగేశ్వర్‌రావు, మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ ప్రజావేదిక

హాజీపూర్, మే 10 : హాజీపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై శుక్రవారం సామాజిక ప్రజావేదిక నిర్వహించారు. డీఆర్డీవో దత్తారావు పనులపై సమీక్ష నిర్వహించారు. జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ సురేశ్, ఎస్‌టీఎం వేణు, ఎస్సార్పీ మహేశ్, ఎంపీడీవో మధుసూదన్, ఎంపీవో శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్వులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

శిబిరాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

కాసిపేట, మే 10 : కాసిపేట మండలం దేవాపూర్‌లోని ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో మంచి ర్యాల ఆదిత్య దవాఖాన సహకారంతో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంపెనీ డిస్పెన్సరీలో పిల్లల, స్త్రీ, జనరల్ ఫిజీషియన్ వైద్యులు మొత్తం 78 మందికి పరీక్షలు చేశారు. ఓరియంట్ ఆధ్వర్యంలో తమ వంతుగా ప్రజలకు సేవలు అందించే క్రమంలో ఈ శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. కంపెనీ యూనిట్ హెడ్ మహేంద్ర ప్రతాప్ జోషి, హెచ్ఆర్ జీఎం కులకర్ణి, ఓరియంట్ అధికారులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు సన్మానం

ఆసిఫాబాద్ టౌన్, మే10 : హజ్ యాత్రికులను రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, ఎంఐఎం నాయకుడు షేక్ చాంద్ , ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి ముజఫర్ హుస్సేన్ శుక్రవారం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉస్మానియా మస్జిద్‌లో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సొసైటీ అధ్యక్షుడు ఉబేద్ బీన్ యాహియ, సొసైటీ బాధ్యులు అహ్మద్ బిన్ అబ్దుల్లా, సయ్యద్ నిసార్, అబ్దుల్ హసన్, సాజిద్, ఎండీ అహ్మద్, ముబాశీర్, తాజ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

బసవేశ్వరుడి జయంతి

వాంకిడి, మే 10 : బసవేశ్వరుడి జయంతిని పురస్కరించుకొని జంగమ, బలిజ, వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. నాయకులు చంద్రశేఖర్, నరేందర్, నాగేంద్రయ్య, శరుణులైన గేంద్రయ్య, జగదీష్, రాకేష్, మహేష్,శైలేష్, సతీష్, జ్యోతి, మాధురి, కళ్యాణ్, నీలాబాయి తదితరులు పాల్గొన్నారు.

జీఎం రవిప్రసాద్‌కు సన్మానం

రెబ్బెన, మే 10: బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జనరల్ సెక్రెటరీ నాగేశ్వర్‌రావు, లైజన్ అఫీసర్ రెడ్డిమల్ల తిరుపతి ఏరియా జీఎం రవిప్రసాద్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్తెం రాజబాబు, అనిల్‌కుమార్, సంజీవ్, రవీందర్, మహేశ్ తదితరులున్నారు.

బాధిత మహిళకు సాయం

వాంకిడి, మే10 : మండలంలోని నవేగాం పంచాయతీ పరిధి టోక్కిగూడకు చెందిన రాజక్క.. గతేడాది వన్య ప్రాణుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగలి రెండు కండ్లను కోల్పోయింది. కాగా, ఆ కుటుంబానికి వాంకిడి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఎస్ఐ సాగర్ పరామర్శించారు. ఆర్థిక సాయంతో పాటు 25 కిలోల బియ్యం, నిత్యవసర సరకులు, అందించారు.

144 సెక్షన్ అమలు

మంచిర్యాల ఏసీపీ, మే 10 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమల్లోకి వచ్చినట్లు కమిషనర్ ఎం శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి మే 13 సాయంత్రం 4 గంటల వరకు అమలులో ఉంటుందని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

బీజేపీ నుంచి దేశాన్ని విముక్తి చేద్దాం

కాగజ్‌నగర్, మే 10 : భారత దేశాన్ని బీజేపీ పార్టీ నుంచి విముక్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సీపీఎం నాయకులు బీజేపీ బంధిఖాన నుంచి దేశాన్ని విముక్తి చేద్దాం అనే పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముంజం ఆనంద్, సాయి కృష్ణ, సుధాకర్, నితీశ్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

వేమనపల